


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం** ఫిబ్రవరి 24,2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం – శిశిర బుతువుమాఘ మాసం – శుక్ల పక్షంతిథి:పూర్ణిమ సా5.10 వరకువారం:శనివారం(స్థిరవాసరే) నక్షత్రం:మఖ రా9.45 వరకు యోగం:అతిగండ మ1.23 వరకు కరణం:బవ సా5.10 వరకు తదుపరి బాలువ తె6.13 వరకువర్జ్యం:ఉ8.33 – 10.18దుర్ముహూర్తము:ఉ6.26 – 7.58అమృతకాలం:రా7.06 – 8.52రాహుకాలం:ఉ9.00 – 10.30యమగండ/కేతుకాలం:మ1.30 – 3.00
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 150 వైఎస్ఆర్/కడప శనివారం 24 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 150 YSR/KADAPA Saturday, 24 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## కాంగ్రెస్‌కు రిలీఫ్.. సీఎం మమత కీలక నిర్ణయం

ఢిల్లీ: ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)ఇండియా కూటమిలో భాగంగా బెంగాల్‌లో సీట్ల సర్దుబాటు అంశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎట్టకేలకు తన పంతం తగ్గించుకుని కాంగ్రెస్‌తో చర్చకు రెడీ అయినట్టు రాజకీయా వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో బెంగాల్‌లో దాదాపు ఆరు లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.వివరాల ప్రకారం.. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇండియ కూటమికి బూస్ట్ లభించింది. ఇండియా కూటమిలో సీట్ల విషయంలో మమతా బెనర్జీ కూడా తన వైఖరిని తగ్గించుకున్నట్టు తెలుస్తోంది. అయితే, గతంలో పశ్చిమ బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మమతా బెనర్జీ ప్రకటించారు. కానీ ఇప్పుడు బెంగాల్, మేఘాలయలో కూడా కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై చర్చలకు తృణమూల్ కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో సీట్ల పంపకంపై ఇరు పార్టీల మధ్య తుది చర్చలు జరిగే అవకాశం ఉంది.ఇక, రెండు పార్టీల మధ్య ఒప్పందం కుదిరితే బెంగాల్‌లో ఆరు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. బెంగాల్‌లోని బెహ్రంపూర్, దక్షిణ మాల్డా, ఉత్తర మాల్డా, రాయిగంజ్, దార్జిలింగ్, పురిలియా స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేసే ఛాన్స్ ఉన్నట్టు సమాచారం. ఇందుకు మమతా బెనర్జీ కూడా సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. కాగా, దీనికి ప్రతిగా మేఘాలయ, అస్సాంలలో ఒక్కో సీటును టీఎంసీ కోరుతోందని సమాచారం.ఇదిలా ఉండగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, సమాజ్‌వాదీ



పార్టీ మధ్య ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో అధికారికంగా సీట్ల ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. యూపీలో కాంగ్రెస్.. అమేథీ, రాయ్‌బరేలీ సహా 17 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపేందుకు అఖిలేష్ ఒప్పుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ కూడా అఖిలేష్‌కు ఎంపీ సీటు ఇచ్చింది. అటు ఆమ్ ఆద్మీ పార్టీతో కూడా కాంగ్రెస్ సీట్లు ఒప్పందం కుదుర్చుకుంది.

## మరిన్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధికి మోడీ శ్రీకారం.

### . తెలంగాణలో ఇవే..

ఢిల్లీ ఫిబ్రవరి 03 (తరణం బ్యూరో) :సార్వత్రిక ఎన్నికల ముందు దేశ వ్యాప్తంగా మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా ఆయా రైల్వేస్టేషన్లు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్నాయి.తాజాగా మరిన్ని స్టేషన్లు అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మరో 550కు పైగా రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ప్రధాని మోడీశంకుస్థాపన చేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మారుస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ స్థాయిలో కేంద్రం మార్పులు చేస్తోంది.గత ఏడాది 508 స్టేషన్ల అభివృద్ధికి ప్రధాని మోడీ శ్రీకారం చుట్టారు. తాజాగా సార్వత్రిక ఎన్నికల ముందు మరో 550 పైగా స్టేషన్ల అభివృద్ధికి మోడీ శంకుస్థాపన చేయనున్నారు. దక్షిణ మధ్య రైల్వేలో 50 పైగా స్టేషన్లు ఈ స్కీమ్‌కు ఎంపికయ్యాయి.తెలంగాణలో..తెలంగాణ రాష్ట్రంలో గద్వాల్, జడ్చర్ల, షాద్‌నగర్, బేగంపేట్, ఉందా నగర్, యాకుత్ పురా, మేడ్చల్, మెదక్, బాసర



తదితర స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా ఎంపికయ్యాయి. ఈ నెల 26న రైల్వే స్టేషన్ల అభివృద్ధికి వర్చువల్‌గా ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు.

## సీఎం జగన్ చేతుల మీదుగా భూ బదిలీ పత్రాలు పంపిణీ



అమరావతి: ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)పేద అక్క చెల్లమ్మల సొంతింటి కలను సాకారం చేస్తూ.. రికార్డు స్థాయిలో 31 లక్షలకు పైగా ఇళ్లపట్టాలు అందించడమే గాక దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఆ స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ వారి పేరు మీదనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం పంపిణీప్రకాశం జిల్లా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రేపు(శుక్రవారం) 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, కట్టుకోడానికి ఇళ్లు కూడా మంజూరు చేసి, ఆ పత్రాలు పంపిణీ చేయనుంది సీఎం జగన్ ప్రభుత్వందీంతోపాటు 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీదుగానే సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని రేపు ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించనున్నారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.ఎలాంటి లింకు డాక్యుమెంట్ల అవసరం లేకుండానే నేరుగా రిజిస్ట్రేషన్‌ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. శుక్రవారం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్లు, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేయనున్నారు. అర్హులైన 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేయనున్నారు, మల్లేశ్వరపురం, అగ్రహారం, యరజర్ల, వెంగముక్కల పాలెం గ్రామాల్లో 536.11 ఎకరాల భూసేకరణ చేసి రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్‌ను అందజేయనున్నారు. భూమి కొనుగోలు, జగనన్న టౌన్ షిప్‌ల అభివృద్ధికి రూ.210 కోట్లు, లే అవుట్‌ల అభివృద్ధికి రూ. 21.33 కోట్లు సీఎం జగన్ ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే.

## ప్రపంచంలో అతిపెద్ద కంపెనీగా అమూల్:

### స్వర్ణోత్సవాల్లో మోదీ ఆకాంక్ష

అహ్మదాబాద్: ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)అమూల్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తుల కంపెనీగా మార్చాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పాడి పరిశ్రమ వృద్ధి రేటు రెండు శాతం ఉండగా మన దేశంలో ఆరు శాతమని చెప్పారు.ప్రస్తుతం ప్రపంచంలో 8వ స్థానంలో ఉన్న 'గుజరాత్ సహకార పాల మార్కెటింగ్ సమాఖ్య' (జీసీఎంఎంఎఫ్) త్వరలోనే మొదటి స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకు కేంద్రప్రభుత్వం అండగా ఉంటుందని, ఇది మోదీ హామీ అని చెప్పారు. జీసీఎంఎంఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని అహ్మదాబాద్‌లోని 'నరేంద్రమోదీ స్టేడియం'లో నిర్వహించిన సమావేశంలో దాదాపు లక్షమంది రైతులు, ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశంలో పాడి పరిశ్రమ టర్నోవర్ రూ.10 లక్షల కోట్లుగా ఉందని, వరి, గోధుమ, చెరకు దిగుబడులు మొత్తం కలిపినా అంతకాదని వెల్లడించారు. అమూల్ నుంచి రోజూ రూ.200 కోట్ల విలువైన



3.5 కోట్ల లీటర్ల పాలు 50కి పైగా దేశాలకు వెళ్తున్నాయని చెప్పారు. రూ.600 కోట్లతో చేపట్టిన అమూల్ విస్తరణ పనుల్ని ఆయన ప్రారంభించారు.

## వామపక్షాలతో పొత్తుల దిశగా కాంగ్రెస్ చర్చలు



విజయవాడ: ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాలతో పొత్తుల దిశగా కాంగ్రెస్ చర్చలు ప్రారంభించింది. విజయవాడలోని పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో సీపీఐ, సీపీఎం నేతలు సమావేశమయ్యారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో వామపక్ష పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఉమ్మడి మేనిఫెస్టో, పొత్తులపై త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించేందుకు అవకాశం ఉంది.

## మేడారం జాతర: వన దేవతలను దర్శించుకున్న సీఎం రేవంత్



ములుగు: ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)మేడారంలో సమ్మక్క, సారలమ్మలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఆసియాలో అతిపెద్ద గిరిజన పండుగ..తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.నిన్న మేడారంలో కీలక ఘట్టం ప్రారంభమైంది. సమ్మక్క తల్లి గద్దెపై కొలువు దీరింది. సమ్మక్కను ప్రధాని పూజారి ప్రతిష్టించారు. వనదేవతల్ని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.చిలకలగుట్టనుంచి సమ్మక్క తల్లి మేడారం గద్దెపైకి చేరడంతో మహాజాతర పరిపూర్ణత సంతరించుకుంది. ఇప్పటికే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి చేరడంతో భక్తుల మొక్కులు జోరందుకున్నాయి. గురువారం రాత్రి చిలకలగుట్టనుంచి పూజారులు, వడ్డెలు సమ్మక్కను భక్తుల జయజయధ్వానాల నడుమ తీసుకొచ్చి గద్దెపె ప్రతిష్ఠించారు. దారిపొడవునా డోలు వాయిద్యాలు, ఆదివాసీల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పూనకాలతో శివసత్తులు ఊగిపోయారు. జై సమ్మక్క.. జైజైసమ్మక్క.. తల్లీ శరణు.. జయహో జగజ్జనని.. సల్లంగాచూడు తల్లి అంటూ భక్తుల నామస్మరణ మార్మోగింది.గద్దెల వద్ద ప్రత్యేక పూజలు..తెలంగాణ కుంభమేళా మేడారం జాతరలో ప్రధాన ఘట్టం సమ్మక్క ఆగమనం. తల్లిరాకతోనే జాతర సంపూర్ణమవుతుంది. కాగా, గురువారం మేడారంలోని సమ్మక్క గుడి శక్తిపీఠం వద్ద పూజారులు, వడ్డెలు సంప్రదాయ దుస్తులు ధరించి కుంకుమ, పసుపు, ఇతర పూజాసామగ్రిని పట్టుకొని గద్దెల వద్దకు చేరి ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజుకు పసుపు కుంకుమ అప్పగించిన తర్వాత పూజారులు చిలకలగుట్టకు చేరుకున్నారు

## ఏడు విడతల్లో పోలింగ్.. మార్చిలో ఎన్నికల షెడ్యూల్



ఢిల్లీ: ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)కేంద్ర ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఎన్నికల కమిషనర్లు త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.కాగా, మార్చి 13వ తేదీ తర్వాత ఏ క్షణంలోనైనా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల కమిషనర్ల రాష్ట్రాల పర్యటన చివరి దశకు చేరుకుంది. మార్చి 12, 13న జమ్మూ కశ్మీర్ పర్యటన అనంతరం ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.ఎన్నికల సంఘం.. అన్ని డివిజన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా ఏర్పాటు చేయనుంది. ఇక, దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కూడా అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# ఘనంగా గంటా నరహరి జన్మదిన వేడుకలు




సిద్ధవటం ఫిబ్రవరి 23 (తరణం విలేఖరి) మండలంలోని జంగాలపల్లి గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ నందు ఘనంగా గంట నరహరి జన్మదిన వేడుకల్లో భాగంగా కట్ చేసి సంబరాలు చేసుకున్నారు రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు గంటా నరహరి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా

ఉందని మరెన్నో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని రాజంపేట నియోజకవర్గ ప్రజల దీవెనలు ఎల్లవేళలా ఉంటాయని పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నా క్యాంటీన్ రాజంపేట నందు ఏర్పాటు చేశారని ఇప్పటికే పలు మండలాలలో పలు గ్రామాలలో నిరుపేదలైనటువంటి వారికి చీరలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు ముస్లిం మైనార్టీ సోదరుల కోసం ఈద్గాలు దత్తత తీసుకున్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే నాయకుడు ఇప్పటివరకు లేరని ప్రజల కోసమే అనునిత్యం కష్టపడుతున్న వ్యక్తి గంటా నరహరి అని పుట్టినరోజు సందర్భంగా గురువారం జంగాలపల్లి గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ నందు 100 కుటుంబాలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేయడమైనది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పాలెం వెంకటమ్మ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, పాలడుగు అయ్యప్ప నాయుడు,సుబ్బారెడ్డి, కొండవీటి సింహం, పార్లమెంటరీ అధికార ప్రతినిధి జింకా శివ,మహేష్ నాయుడు, జింక ఓబులేసు,మైనార్టీ నాయకులు కదిరుల్లా తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్

## ప్రమాదం జరగకుండా ఆపిన ఏఎస్ఐ గోవిందరావు




(అనకాపల్లి.ఫిబ్రవరి23, తరణం ప్రతినిధి)మద్యం సేవించి స్కూల్ బస్సు నడుపుతున్న ఒక ప్రైవేటు విద్యాసంస్థల స్కూల్ బస్ డ్రైవర్ రెడ్డి రాజబాబును అదుపులోకి తీసుకొని బస్సుతోపాటు కోర్టుకు హాజరు పరిచినట్లు ఏఎస్ఐ గోవిందరావు తెలిపారు.పాయకరావుపేట తాండవ షుగర్ ఫ్యాక్టరీ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తుని నుండి కోటనందూరు వెళ్తున్న ప్రైవేటు విద్యాసంస్థల స్కూల్ బస్ డ్రైవర్ విద్యార్థులతో బస్సును రోడ్డుకు అటు ఇటుగా నడుపటం గమనించిన ఏ ఎస్ ఐ తన సిబ్బంది సహాయంతో బస్సును ఆపి డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా మద్యం తాగినట్లుగా నిర్ధారణ అయినట్లు తెలిపారు.బస్సు డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని,విద్యాసంస్థల యాజమాన్యానికి సమాచారం అందజేసి వేరే బస్సుల్లో వారి వారి ఇళ్లకు పంపినట్లు ఏఎస్ఐ గోవిందరావు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా స్కూల్ బస్సులను ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీలు నిర్వహించాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.సకాలంలో బస్సు ఆపిన ఏఎస్ఐ గోవిందరావును ప్రజలు అభినందించారు.

# ఈ నెల 25న ఉచిత కంటి వైద్య శిబిరం.




మదనపల్లి ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ప్రతి నెలా నాల్గవ ఆదివారం స్థానిక మదనపల్లె జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉచిత కంటి చికిత్సా శిబిరం నిర్వహించబడునని నిర్వాహకులు చిన్ని తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ఈ నెల నాల్గవ ఆదివారం 25 వ తేది న నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి లో శుక్లం మరియు చూపు మందగించిన వారు వినియోగించుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతుందని పేర్కొన్నారు.ఇతర వివరాలకు చిన్ని 9440078976, 9849173171నెంబర్లు ను సంప్రదించాలని కోరారు.

# జిల్లాలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు ఇచ్చిన నోటీసులపై పునరాలోచించాలి

## -జిల్లా వైద్యశాఖ అధికారికి వినతిపత్రం.
## -డి వై ఎఫ్ ఐ నగరకార్యదర్శి డి. ఎం. ఓబులేసు.

కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి- 23-( తరణం విలేఖరి)-జిల్లాలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు ఇచ్చిన నోటీసులపై పునరాలోచించాలని డి వై ఎఫ్ ఐ నగర కార్యదర్శి డి. ఎం.ఓబులేసు, సిఐటియు నగరఅధ్యక్షులు పి.చంద్రారెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారి నాగరాజును కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓబులేసు, పి.చంద్రారెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు ఎం ఎల్ టి, డి ఎం ఎల్ టి, బి ఎస్ ఎం ఎల్ టిల లాంటి వృత్తిపరమైన కోర్సులుచదివి, ఉత్తీర్ణులై, సర్టిఫికెట్లుపొందిన చాలామంది యువత నిరుద్యోగులుగానే ఉన్నారని,ప్రభుత్వం వైపునుంచి ఎటువంటి నియామకాలులేక స్వతంత్రంగా తమజీవనం గడపడానికి చాలా సంవత్సరాలుగా జిల్లాలో వందకుపైగా మెడికల్ ల్యాబ్స్ నడుపుకుంటున్నారని, ఇటీవల పెథాలజిస్టులంతా సుప్రీంకోర్టును ఆశ్రయించగా కోర్టు ప్రతిమెడికల్ ల్యాబ్ వారు తప్పకుండా పెథాలజిస్టును నియమించుకోవాలని తీర్పుఇచ్చిందని, దానికి అనుగుణంగానే జిల్లా వైద్యశాఖ అధికారి నిరుద్యోగులైన ల్యాబ్ టెక్నీషియన్లకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. టెక్నీషియన్లకు ఇచ్చినటువంటి నోటీసులపై మరొకసారి పునరాలోచించాలని ఆవృత్తివిద్యలో

ఉత్తీర్ణులై,నిరుద్యోగులైన వారిని రోడ్డున పడేయకుండా వీరి సమస్యల్ని పరిష్కరించాలని ఆయన రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేసుకుని నడుపుతున్న ల్యాబ్స్




ని యధావిధిగా పనిచేసుకునే విధంగా అనుమతి ఇవ్వాలని కోరారు. ల్యాబ్ టెక్నీషియన్లుకూడా రక్తపరీక్షలన్నిటిని ఖచ్చితమైన ప్రమాణాలను పాటిస్తూ బాధితులకు నాణ్యమైన సేవలు అందించాలని అప్పుడే మనం మనవృత్తికి న్యాయం చేసినవాళ్ళం అవుతామని, ఆదర్శంగా నిలుస్తామని, కోవిడ్ 19 లాంటి విపత్కర పరిస్థితుల్లో మనం ఆదర్శనీయమైన సేవలు అందించామని అదే ఒరవాడిని కొనసాగించాలని వారికి సూచనచేసారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించండి

## రైతులు గిట్టుబాటు ధర అడిగితే కాల్చి చంపుతారా..
## ..ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ



(అనకాపల్లి.ఫిబ్రవరి23, తరణం ప్రతినిధి)సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు (కేంద్ర కార్మిక సంఘాల వేదిక), కేంద్ర రైతు సంఘాలు పంజాబు హర్యానా సరిహద్దుల్లో రైతుల మీద జరిగిన కాల్పులను నిరసిస్తూ,యువరైతు శోభాకర్ సింగ్ మృతికి కారణంగా దేశవ్యాప్తంగా బ్లాక్ డేగా ప్రకటించాయి,ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక అంబెడ్కర్ విగ్రహం వద్ద 4రోడ్ల సెంటర్లో ఏఐటీయూసీ,సిఐటి యు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ,సిఐ టి యు నాయకులు ఆర్ శంకర్, రైతు సంఘం నాయకులు కర్రీ అప్పారావు, ఆర్ అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల వేదిక,కేంద్ర రైతు సంఘాల ఐక్యవేదిక యువ రైతును దారుణంగా కాల్పులు జరిపి హత్య చేయడాన్ని మరియు అనేక మంది ఇతర వ్యక్తులకు గాయాలు కలిగించడాన్ని తీవ్రంగా ఖండిస్తోంది.ఈ ఘోరమైన అన్యాయానికి ప్రతిస్పందనగా, సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు శుక్రవారం భారతదేశం అంతటా బ్లాక్ డేగా పాటించాలని ప్రకటించాయి,ఖనౌరీ మరియు శంభు సరిహద్దులలో హర్యానా పోలీసులు మరియు కేంద్ర బలగాలచే క్రూరత్వాన్ని ఎదుర్కొన్న రైతులకు కేంద్ర కార్మిక సంఘాల వేదిక సంఘీభావంగా తెలిపినవి. బల్లో గ్రామానికి చెందిన చరణ్‌జిత్ సింగ్ కుమారుడు శుభకరన్ సింగ్ తలకు బలమైన గాయాలు తగలడంతోపాటు అనేక మంది రైతులకు కూడా గాయాలు కావడం,హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అనుసరించిన అణచివేత వ్యూహాలను గుర్తుచేస్తోంది.రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జీలు,ప్లాస్టిక్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ షెల్స్‌తో సహా మితిమీరిన బలప్రయోగం దారుణము.ఢిల్లీ సరిహద్దుల నుండి తమ నిరసనను శాంతియుతంగా ఎత్తివేసిన ఈ రైతులు ప్రభుత్వం నుండి న్యాయం మరియు జవాబుదారీతనం మాత్రమే కోరారు,అందువల్ల బ్లాక్ డేగా పాటించి రానున్న ఎన్నికల్లో కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి,కార్మికులు మరియు రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత విధానాలకు వ్యతిరేకంగా సామూహిక ఆగ్రహాన్ని వ్యక్తం చేసి రైతు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని వెంటనే రానున్న ఎన్నికలలో గద్దె దించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మిక,రైతు సంఘాలు నాయకులువై.ఎన్.భద్రం,దొరబాబు, కోరిబిల్లి శంకర్,రామచంద్ర రావు,చిన్ని,సత్యనారాయణ, వియ్యపు రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులతో జగన్ రెడ్డి చెడుగుడు

## జీతాల కోసం ప్రతి నెలా పడిగాపులే -
## బుద్ధ నాగ జగదీష్

(అనకాపల్లి.ఫిబ్రవరి23, తరణం ప్రతినిధి)వైసిపి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇంటీరియ%శీ% రిలీఫ్ 30శాతం (ఐ ఆర్) ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ జిఐఎస్ ఎపిజిఎల్ఐ,పెండింగ్ లో ఉన్న డి ఎ కరువు భత్యం రిలీజ్ చేయాలని,పెన్షన్ లో ఉన్న క్వాంటం లో ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే తొలగించి పూర్తిస్థాయిలో పెన్షన్ దారులకు చెల్లింపులు చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు రాష్ట్ర పెన్షన్ దారులు అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పాలనలో గంట కొట్టినట్టుగా ఒకటో తేదీన వేతనం,పీఎఫ్,జీపీఎఫ్,డీఏ తదితర సదుపాయాలు.పిలిచి మరీ రుణాలిచ్చే బ్యాంకులు, సకాలంలో పదవీ విరమణ ప్రయోజనాలు,లెక్క తప్పకుండా వచ్చే పింఛను, డీఏ చెల్లించాలని,ధరలకు అనుగుణంగా ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరే స్వేచ్ఛ వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు హక్కులు కోల్పోయారని నాగ జగదీష్ జగన్ రెడ్డి ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. ఇప్పుడు సీఎం జగన్ రెడ్డి పాలనలో ఎప్పుడొస్తుందో తెలియని వేతనం, పీఎఫ్, జీపీఎఫ్,ఆర్జిత సెలవు బిల్లుల ఊసే లేదని,పెండింగ్‌లో డీఏలు, పీఆర్సీ బకాయిలు. సకాలంలో అందని పదవీ విరమణ ప్రయోజనాలు. పింఛను కోసం నెలల తరబడి నిరీక్షణ,ఏదైనా అడగాలంటేనే భయం,వెరసి,వేతన జీవులు, వేదన జీవులుగా మారిన దుస్థితి నెలకొందని నాగ జగదీష్ అన్నారు,ఉద్యోగ సంఘాలు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరికాదని ఏ సమస్యనైనా కలిసి కూర్చొని పరిష్కరించుకోవాలని అవసరమైతే కాళ్లు పట్టుకునే నేర్పు ఉండాలి”-2022, నవంబరు 27న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేసి వారిని నట్టేట ముంచేసారని నాగ జగదీష్ మండిపడ్డారు.ఉద్యోగుల సొమ్మును వాడేసుకుంటున్న సర్కారు,ఎన్నికలకు ముందు ఉద్యోగులకు జగన్‌రెడ్డి అనేక హామీలిచ్చారని,తీరా అధికారంలోకి వచ్చాక వారిని ఎన్ని రకాలుగా వేధించాలో అంతా చేశారని వారంలో సీపీఎస్ రద్దు చేసి,పాత పింఛన్‌ను పునరుద్ధరిస్తానని చెప్పి మడం తిప్పేసారని,ఈ ఐదేళ్లలో ఒక్క డీఏ బకాయినీ విడుదల చేయలేదని,నెల జీతాలు,పదవీ విరమణ పొందిన వారికి ప్రయోజనాలు




ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి,విశ్రాంత ఉద్యోగుల పింఛనుదీ అదే పరిస్థితి, జీపీఎఫ్, పీఎఫ్ డబ్బుల కోసం పెట్టే బిల్లుల మంజూరు కూ దిక్కు లేదని,ఉద్యోగుల సొమ్మును సర్కారు వాడేసుకోవడంతో అవసరాలకు వారు అవస్థలు పడాల్సి వచ్చిందని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు.సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన డబ్బును గత ఏప్రిల్ నుంచి సంబంధిత ఖాతాల్లో జమ చేయడం లేదని,సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధమవ్వాలని ఆయా సంఘాలు పిలుపునిస్తే పోలీసులతో అణచివేస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని,ఒక్కో ఉద్యోగికి జగన్ సర్కారు సరాసరిన రూ.రెండున్నర లక్షలకుపైగా బకాయి పడిందని,2023కు సంబంధించిన జనవరి,జులై డీఏలను మంజూరు చేయలేదని 2022 జులైలో మంజూరు ఉత్తర్వులు ఇచ్చినా ఇంతవరకు ప్రయోజనాలు అందలేదని 2018 జులై, 2019 జనవరి డీఏలకు సంబంధించిన 66 నెలల బకాయిలను కొంతమంది ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంది. సాంకేతికంగా ఇచ్చేసినట్లు చూపి ఉద్యోగుల నుంచి ఆదాయపు పన్ను మినహాయించేశారని,కరోనా కారణంగా ప్రభుత్వ ఆదాయం తగ్గిందని,చెల్లించలేమంటూ 2020 జనవరి,జులై,2021 జనవరికి రావాల్సిన మూడు డీఏలను ఎగ్గొట్టిందని,ఇలా అబద్ధాలు చెప్పుకుంటూ జగన్ రెడ్డి ఉద్యోగులను మోసం చేస్తూ వారిపై పోలీసులు చేత గృహనిర్బంధంలో,అక్రమ కేసులు పెట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లిపోయానని ఇక సాగనంపడమే ఉందని నాగ జగదీష్,కాశీ సత్యనారాయణ జోష్యం చెప్పారు.

# నారాయణ స్కూల్,హౌసింగ్ బోర్డ్ బ్రాంచ్ నందు రైమ్స్ కాంపిటేషన్స్

కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-23-(తరణం విలేఖరి)-కడప నగరంలోని నారాయణ స్కూలు,హౌసింగ్ బోర్డ్ బ్రాంచ్ నందు పిల్లలకు రైమ్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ గీత తెలిపారు.ఎ జి ఎం శ్రీనివాసులు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని,చిన్నపిల్లల్లో

ఉత్సాహాన్ని పెంచడానికి మరియు వారి యొక్క తెలివితేటలు, పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వారు అన్నారు.ఒక్క నారాయణ విద్యాసంస్థల్లో మాత్రమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారని, ఈ కార్యక్రమంలో పిల్లలు చాలాఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్కూల్ టీచర్లు పాల్గొనడం జరిగింది.



24.02_Thur-Tharanam 1-8.qxd 2/23/2024 7:35 PM Page 3



# ఏపిఎస్ఆర్టిసి పెట్రోల్ బంకును ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బి రెడ్డి మల్లిఖార్జున రెడ్డి.

### ప్రయాణికులకు నాణ్యమైన సేవలు ఇవ్వడంతో పాటు ఆదాయ వనరులు పెంచుకోవడంపై దృష్టి.
### వచ్చేవారం నుండి ఆర్టీసీలోకి కొత్త బస్సులు రాక.
### త్వరలో జిల్లాలో మరిన్ని పెట్రోల్ బంకులు ఏర్పాటు.





మదనపల్లె ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లె లో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ పక్కన పెట్రోల్ బంకును ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బి రెడ్డి మల్లిఖార్జున రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఎక్స్ అఫీషియో ఎండి మరియు కమిషనర్ ద్వారకా తిరుమల రావు, ఏపీఎస్ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి, మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, వార్డు కౌన్సిలర్ ముబీనా లను మదనపల్లి వన్ డిపో మేనేజర్ మూరే వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో ఘణంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పెట్రోల్ బంక్ ఆఫీస్ గదిని మరియు పెట్రోల్ పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడం తో పాటు ఆదాయ వనరులు పెంచుకోవడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నే పెట్రోల్ బంకులు ఏర్పాటు, కార్గో పార్సిల్, కొరియర్ సర్వీస్, ఆర్టీసీ స్థలాలను లీజుకి ఇవ్వటం, షాప్ రూముల అద్దె వంటివి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కేవలం టిక్కెట్ ద్వారా వచ్చే ఆదాయానికే పరిమితం కాకుండా కొత్త ఆదాయ వనరులను పెంచుకోవడం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 40 పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనుండగా ఇప్పటికి ఎనిమిది ఏర్పాటు చేయడం జరిగిందని మరికొన్ని పురోగతి లో కొనసాగుతున్నాయన్నారు. ఆర్టీసీ 2500 బస్సులు కొనుగోలు చేయడం జరిగిందని ఇవి వచ్చేవారం నుండి ప్రతి నెల ఆర్టీసీలోకి కొత్త బస్సులు వచ్చి చేరుతాయని స్పష్టం చేశారు. అలాగే వెయ్యి అద్దె బస్సులు, ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయిన్నారు. దేశం లోనే మెరుగైన ప్రజా రవాణా సంస్థ గా సౌకర్యాలు కల్పించడంలో ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. ఎండి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రతి రూపాయికి జవాబు దారితనం ఉంటుందని సంస్థను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలు, ప్రయాణికులు అందరిపై ఉందని పేర్కొన్నారు. సంస్థ నాణ్యమైన సేవలను అందించడంలో ముందుంటుందని పేర్కొన్నారు. వచ్చే వారం నుండి సూపర్ లగ్జరీ, లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు తో కొత్త బస్సులు వచ్చి చేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ఆర్టీసీ సిబ్బంది, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 'విలువలతో కూడిన బోధన చేయాలి'




కమలాపురం, ఫిబ్రవరి 23(తరణం విలేఖరి): సీకే. దిన్నె మండలంలోని మండల విద్యాశాఖ అధికారులు వెంకటరామిరెడ్డి, రమాదేవిల ఆధ్వర్యంలో భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ రాఘవరెడ్డి, జిల్లా విద్యాశాఖధికారి అనురాధ, సమగ్ర శిక్ష పథక అధికారి ప్రభాకర్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు విలువలతో కూడిన బోధన చేయాలని అన్నారు.

# గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల్లో అన్ని ముందస్తు చర్యలు...

### ఏపీపీఎస్సీ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి...
### జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



నెల్లూరు ఫిబ్రవరి 23(తరణం బ్యూరో )జిల్లా వ్యాప్తంగా ఈనెల 25న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 2 పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో గ్రూప్-2 పరీక్షలు నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, డిఆర్ఓ లవన్న, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబురావు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఈనెల 25న నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 23908 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు మొదలగు అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, ఈ సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రూట్ ఆఫీసర్లు ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# శ్రీ బాలా త్రిపురా సుందరి అమ్మవారి కి రాహుకాలం పూజలు...





నెల్లూరు ఫిబ్రవరి 23(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి రాహుకాలం పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా శిరీష నాయుదు వ్యవహరించారు.

# నూతన భవనం లోకి బ్యాంక్ సేవలు మార్పు




లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 23 తరణం విలేఖరి కడప రోడ్డులో పాత భవనం లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను లక్కిరెడ్డిపల్లె - రాయచోటి రోడ్డు లోని చర్చి పక్కన 26వ తేదీ ఫిబ్రవరి సోమవారము నూతన భవనంలోకి మార్చబడుతున్నది కావున ఖాతాదారులు గమనించి 26 వ తేది నుండి నూతన భవనం నందు సేవలు వినియోగించుకోవలసిందిగా లక్కిరెడ్డిపల్లె బ్రాంచ్ చీఫ్ మేనేజర్ , చంద్రశేఖర్ ఖాతాదారులనుతెలియపరచడమైనది

# మైనార్టీలను ఆదుకుంది నారాయణే....

### గత ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం..
### మాజీ మంత్రి నారాయణ సతీమణి రమాదేవి



నెల్లూరు ఫిబ్రవరి 23(తరణం బ్యూరో )తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అండగా నిలిచింది మాజీ మంత్రి పొంగూరు నారాయణేనని..ఆయన సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా...ఆమె నెల్లూరు నగరం 39వ డివిజన్ లోని మూలాపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా రమాదేవికి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి డివిజన్లోని ప్రతీ ఇంటికెళ్లి...రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి...నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. ఇందుకు వెంటనే స్పందించి ప్రజలు...అమ్మ...2019లో ఒక్క ఛాన్స్ అని మోస పోయాం... ఈ సారి అలాంటి తప్పు చేయమని...ఖచ్చితంగా మా నారాయణ సార్ని గెలిపించుకొని తీరుతామని రమాదేవికి కొండంత భరోసా ఇస్తున్నారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు...ప్రతీ డివిజన్లో అనూహ్య స్పందన లభిస్తోందని తెలిపారు. గతంలో మాజీ మంత్రి నారాయణ మైనార్టీల కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే వారన్నారు. అదే విధంగా ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫా, దుల్హన్ పథకం వంటి వాటిని తీసుకువచ్చారని తెలిపారు. టీడీపీ హయాంలో దుల్హన్ పథకంతో రూ. 1 లక్ష ఇచ్చేవారని దాంతో పెళ్లి చేసుకునేవారని చెప్పారు. ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేయడంతో మైనార్టీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధేనని.. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. 2024లో టీడీపీ గెలుపు ఖాయమని...నారాయణ రాగానే...అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఒక్క ఛాన్స్ తో తామంతా మోస పోయామని...ఈ సారి ఆ తప్పు చేయమని...మా నారాయణ సార్ ని గెలిపించుకొని...మా నెల్లూరుని అభివృద్ధి చేసుకుంటామని ప్రజలే రమాదేవికి హామీ ఇస్తుండడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్,జనరల్ సెక్రటరీ సుజనా,యూనిట్ ఇంచార్జ్ గోపిక,పిట్ల సాయి,బూత్ కన్వీనర్ బాల్కిస, బి ఎల్ ఏ పావని రెడ్డి, కళ్యాణి ..టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం జగన్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం.



మదనపల్లె ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ లో మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ విడుదల చేయడానికి నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపేందుకు కూడా అనుమతులు ఇవ్వకుండా హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమని రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిది వేల్పుల శ్రీధర్ విమర్శించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ పేరుతో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వ తీరు నిరసిస్తూ ధర్నా చేసేందుకు వెళుతున్నారని నెపంతో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును విమర్శించారు. రెండు లక్షల 30 వేల టీచర్స్ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 6 వేల ఉద్యోగాలకు డీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వడం సమంజసమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కేంద్రం తీరు అమానవీయం

### వామపక్ష నాయకులు



రాజంపేట.ఫిబ్రవరి.23 (తరణంప్రతినిది)గిట్టుబాటు ధర, న్యాయమైన డిమాండ్ల కోసం రైతులు చేస్తున్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అమానవీయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ బాధ్యులు పూల భాస్కర్ తెలిపారు. రాష్ట్ర కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమ బాటలో ఉన్న రైతులకు సంఘీభావం తెలుపుతూ శుక్రవారం జాతీయ రహదారిలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద కార్మిక నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్, పూల భాస్కర్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటం తీవ్ర స్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో పంజాబ్ లో పోలీసులు జరిపిన కాల్పుల్లో 21 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ మృతి చెందడం తీవ్ర బాధాకరమని తెలిపారు. మరో రైతు గుండెపోటుతో మృతి చెందడం విచారకరమని అన్నారు. లక్షలాదిమంది రైతులు పోరుబాటలో ఉన్నా మద్దతు ధర చెల్లిస్తామని, కేసులు ఎత్తివేస్తామని హామీలు గుప్పించిన బిజెపి ప్రభుత్వం హామీల అమలును ఉల్లంఘించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం బిజెపి నిరంకుశత్వానికి తార్కాణమని తెలిపారు. రైతుల న్యాయమైన హామీలు నెరవేర్చే వరకు వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులు ప్రసాద్, సురేష్, లక్ష్మణ్, హరి, సుంకన్న, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

24.02_Thur-Tharanam 1-8.qxd 2/23/2024 7:35 PM Page 4



# జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

## జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్




రాజంపేట.ఫిబ్రవరి.23 (తరణం ప్రతినిధి)రాప్తాడులో జర్నలిస్టుపై దాడి అత్యంత హేయమైన చర్య అని, దీనిని జనసేన పార్టీ ముక్తకంఠంతో ఖండిస్తోందని రాజంపేట జనసేన సమన్వయకర్త అతికారి దినేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణ శివారులోని యల్లమ్మ ఆలయం సమీపంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి టిడిపి, జనసేన కూటమికి ప్రజలలో ఉన్న ఆదరణ, ఆ ఆదరణను నిష్పక్షపాతంగా ప్రచురించే పత్రికల పట్ల కక్ష పెంచుకుని ఓటమి భయంతో పత్రికా రంగంపై దాడికి సిద్ధపడ్డారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మూల స్తంభమైన జర్నలిజంను జగన్ రెడ్డి అణచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిత్యం ప్రజా సమస్యలపై అక్షర యుద్ధం చేసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్ దోపిడీలకు పాల్పడుతూ.. హత్యలు, అత్యాచారాలు, రౌడీయిజానికి తెర లేపడం ఆయన సైకో తత్వానికి నిదర్శనమన్నారు. నియంతలు, నిరంకుశత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని, ఇలాంటివారు కాలగర్భంలో కలిసిపోక తప్పదని హెచ్చరించారు. గతంలో పత్రికా రంగంపై ఉక్కు పాదం మోపేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో నెంబర్ 938 ని విడుద చేస్తే తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి 2019 అక్టోబర్ 20న జీవో నెంబర్ 2430 విడుదల చేశారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే జర్నలిజంపై ఎన్ని దాడులకు పాల్పడినా, పాత్రికేయులను ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ప్రశ్నించే గొంతుకను ఆపలేరని హితవు పలికారు.

# హజరత్ సల్మాన్ ఫార్సి మస్జిద్ ను సందర్శించిన జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్.

## కమిటీ సభ్యులతో కలిసి నమాజ్ లో పాల్గొన్న ఎస్ ఏ కరీముల్లా.
## మసీదు ముందు భాగంలో రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన.



మదనపల్లె ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లె పట్టణం 22వ వార్డు ప్యారానగర్ లో గల హజరత్ సల్మాన్ ఫార్సి మస్జిద్ ను జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా సందర్శించారు. శుక్రవారం మస్జిద్ కు వెళ్లిన అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా ను సర్కాజి కె. ఇక్బాల్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. కమిటీ సభ్యులతో కలిసి వక్ఫ్ బోర్డు చైర్మన్ నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సమావేశమయ్యారు. మస్జిద్ లో సమస్యల పైన సభ్యులతో సమీక్షించారు. అలాగే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనుల పైన ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా త్వరలో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో మస్జిద్ కు నిత్యం నమాజ్ చదువు కోవడానికి వచ్చి వెళ్ళే వారికి ఇబ్బంది లేకుండా ఉండటానికి చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పురోగతి మరియు నాణ్యత ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఏ కరీముల్లా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు అందిస్తున్న సేవలను సంక్షేమ పథకాలను వివరించారు. మసీదు ముందు భాగంలో గతంలో ఆగిపోయిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవతో మున్సిపల్ చైర్మన్ మనుజా రెడ్డి, వార్డు కౌన్సిలర్ ముబీనా ల సహకారంతో పునః ప్రారంభం కావడం జరిగిందని గుర్తు చేశారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు వైకాపా ఇన్చార్జి నిస్సార్ అహమ్మద్ ల సహకారంతో మసీదుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం సర్కాజి తో కలిసి కమిటీ సభ్యులు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ను దుశ్యాలు వ పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రఫీ, ఖాజా, ఫయాజ్, షౌకత్ లు పాల్గొన్నారు. అదే విధంగా 14 వార్డు సచివాలయం నందు వార్డు కౌన్సిలర్ షేక్ షబానా తో కలసి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా వాలంటీర్లు కు వందనం కార్యక్రమంలో భాగంగా వార్డు ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లు ను దుశ్యాలువ, ప్రసంసా పత్రాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి యువ నాయకులు షేక్ సైదు జన్మదిన వేడుకలు.

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు.





మదనపల్లె ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి వీర విధేయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ సైదు జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ,సీనియర్ నాయకులు నాగూర్ వలిల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ సైదు చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందాడన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి మంచి భవిష్యత్తు ఉ ంటుందన్నారు. అనునిత్యం టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్న సైదు ఆ భగవంతుడి ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రసాద్, ఇంతియాజ్, నాసిర్, షబ్బీర్, అక్రం, పందు, జావిద్ మరియు సైదు మిత్రబృందం పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి పాలన

## ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు
## ఎమ్మెల్యే మేడా,జెడ్పీ చైర్మన్ ఆకేపాటి,
## మున్సిపల్ చైర్మన్ పోలా



రాజంపేట. ఫిబ్రవరి .23 (తరణం ప్రతినిధి)అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతోందని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రాజంపేట పట్టణం, మండల పరిధిలో నాల్గవ ఏడాది వాలంటీర్లకు వందనం- గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర-సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంలో శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి, అకేపాటి అమర్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ

ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాల్గవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు.జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.వివక్ష , అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంభాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు.57 నెలల జగనన్న పాలనలో కనీవినీ ఎరుగని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. జగనన్న ప్రతి అక్కచెల్లెమ్మ హృదయాన్ని తట్టారని,ప్రతి రైతన్న మనసులో నిలిచారన్నారు.ప్రతి అవ్వాతాత చక్కటి చిరునవ్వు ల్లో నిలిచారన్నారు.చదువుకుంటున్న ప్రతి పిల్లాడి మనసులో నిలిచారన్నారు.ఈ పథకాలను అందుకున్న ప్రతి ఒక్క కుటుంబం జగనన్న కు ఒక స్టార్ క్యాంపెయినర్గా వారందరూ ఇంటిలో నుంచి బయటకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైయస్సార్సీపీకి ప్రజలు 2019లో ఒక్కసారి అధికార మిస్తేనే, మొదటిసారి ఛాన్స్ ఇస్తేనే, రైతులకు అదనంగా ఇంతకముందు రైతన్నలు ఎప్పుడూ చూడని విధంగా, రైతు భరోసాను జగన్ అందించారన్నారు.గ్రామాలలో రైతులను చేయిపట్టుకుని నడిపించే రైతుభరోసా కేంద్రాలను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చి ఇచ్చారని, పగటి పూటే రైతన్నలకు తొమ్మిది గంటలపాటు

ఉచిత విద్యుత్ ను అందించారన్నారు. మొట్టమొదటిసారిగా ఏ సీజన్లో నష్టం జరిగితే ఈ సీజన్ ముగిసే లోగానే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం మొదలుపెట్టింది కూడా జగనన్నే నన్నారు. రైతన్నకు మొట్టమొదటి సారిగా ఎప్పుడూ జరగనివిధంగా ఉచితంగా పంటల బీమా ఇస్తున్నది కూడా ఈప్రభుత్వమేనన్నారు. రైతులకు తోడుగా ఉంటూ ఆదుకునే కార్యక్రమాలు జగన్ పాలనలోనే జరిగాయని, ఈ పథకాలన్నీ ప్రతి రైతన్నకు కొనసాగాలన్నా, రైతులను పీడించే బాబు మార్క్ దళారీ వ్యవస్థ మళ్లీ రాకూడదన్న, అందుకోసం ప్రతి ఒక్క రైతన్న ప్రచార సారధులుగా వ్యవహరించి ఇంకో వందమందికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరగపోతొందన్నారు.ఈ యుద్ధంలో పేదవాడి భవిష్యత్ కొరకు, పేదవాడి తరపున నిలబడడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.చంద్రబాబు హయాంలో శాశ్విత అభివృద్ధి పథకం ఒకటైన ఉందా అని ప్రశ్నించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, పీజు రీయంబర్స్ మెంట్,ఉచిత విద్యుత్, 108,104 పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.జగన్ పాలనలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు ,అమ్మఒడి,డ్వాక్రా రుణమాఫీ, చేయూత,రైతు బరోసా తదితర పథకాలును పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు పది పోర్టుల అభివృద్ధి , వైజాగ్ ను పారిశ్రామికంగా సీఎం జగన్ అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో చెప్పుకునేదానికి శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశించారు.ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు.ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు .ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్స్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, రాజంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జెడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీటీసీలు సర్పంచులు, ఛైర్మెన్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళా నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు అందరు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చొరవ చూపాలి.

## ఆప్ మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ సయీద్ రహీం.



మదనపల్లె ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఆమ్ ఆద్మీ పార్టీ మదనపల్లి నియోజక వర్గం కన్వీనర్ సయీద్ రహీం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అపార్టీ నాయకులతో కలిసి ఆప్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సయీద్ రహీం మాట్లాడుతూ పట్టణంలోని బెంగళూరు, కదిరి, చిత్తూరు, తిరుపతి రోడ్డులలో చాలా వరకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారని అవి సన్నగా ఉండడం, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలను మేరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అధికార బిజెపి అక్రమాలకు పాల్పడిందన్నారు. ఎనిమిది మంది ఆప్ కార్పొరేటర్ల ఎన్నికను రిటర్నింగ్ అధికారులు రద్దు చేయడంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఆప్ పార్టీ అభ్యర్థిని మేయరుగా సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందన్నారు. ఈ తీర్పు బిజెపికి చెంపపెట్టు అన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా మరిన్ని అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ అమరనాథ్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణం సమస్యల వలయంలో చిక్కుకున్న దన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య అధికమై పోయిందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం మహిళా ఇంఛార్జ్ కె.సరళ, బాలాజీ, మురళీ కృష్ణ,రెడ్డి నాయక్,మహేష్ లు పాల్గొన్నారు.

# వినికిడి మిషన్ పంపిణీ.






కడప, కార్పొరేషన్ ఫిబ్రవరి23(తరణం విలేఖరి)31 వ డివిజన్లోని వినికిడి లోపంతో బాధపడినటువంటి వ్యక్తి బాధని చూడలేక 31వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.అజ్మతుల్లా ఖాన్ చెవి వినపడని సమస్య ఉన్న జాఫర్ అనే వ్యక్తికి వినబడే దానికి వీలుగా ఉంటే వినికిడి యంత్రాన్నిశుక్రవారం 31 వ డివిజన్.సచివాలయంలోఅందజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇస్మాయిల్ కో-ఆప్షన్ మెంబర్ హరూన్ బాబు పాల్గొనారు.

# ఆర్టీసీ టూ డిపో కార్మికుల సమస్యలను పరిష్కరించండి.

## ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎండిలకి వినతి.



మదనపల్లె ఫిబ్రవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె రెండవ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని ఏపీపీటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఎండి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 114 సర్వీసులు ఉండేవని, ప్రస్తుతం 77 సర్వీసులు మాత్రమే ఉన్నాయని, రద్దుచేయబడిన సర్వీసులను పునరుద్దించాలన్నారు. సర్వీసులు రద్దుచేయడం వలన సిబ్బంది స్పేరులోకి వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. డిపో నందు మహిళా సిబ్బంది విశ్రాంతి గదిని ఏర్పాటు చేసి, పురుషుల విశ్రాంతిగదిని ఆధునీకరించాలన్నారు. గ్యారేజీ నందు వున్న ఆర్.ఓ.ప్లాంటును సెక్యూరిటి పాయింట్ వద్ద అమర్చి, సిబ్బందికి ఆర్.ఓ.ప్లాంటును అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండు నందు సి.సి. రోడ్డు వేయవలెనని, బస్టాండులోని మూత్రశాలలను ఆధునీకరించి, వాష్ రూముల సంఖ్య పెంచాలన్నారు. బస్సు పాస్ కౌంటర్ నందు ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని, బస్సు పాస్ కాంట్రాక్టును రద్దుపరచి ఆర్.టి.సి. సిబ్బందిచే నడిపినచో సంస్థలో సిబ్బంది జాగ్రత్తగా పనిచేసి విద్యార్థులకు సౌకర్యంగా వుంటుందన్నారు. పై సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటిడి ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ ఎస్.కె.హుస్సేన్,జిల్లా అధ్యక్షులు సిప బాబు,జిల్లా కార్యదర్శి బీ.సీ.శేఖర్,వన్ అండ్ టు డిపో మధు లు పాల్గొన్నారు.

24.02_Thur-Tharanam 1-8.qxd 2/23/2024 7:35 PM Page 5



# బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కార్ ప్రమాదంలో మృతి

పఠాన్ చేరు, ఫిబ్రవరి 23 (తరణం ప్రతినిధి):సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి ఎన్నికైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత పఠాన్ చేరు ఔటర్ రింగురోడ్డు మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె ప్రయాణిస్తున్న కారు పఠాన్ చేరు సమీపంలో ఓఆర్ఆర్ పై అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో లాస్య నందిత అక్కడికక్కడే మరణించారు. కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. లాస్య నందిత కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు. ఇంతకు ముందు నల్గొండలో కేసీఆర్ పాల్గొన్న సభకు వెళ్లిన సమయంలోనూ ఆమె కారుకు ప్రమాదం జరిగింది. నల్గొండ బీఆర్ఎస్ బహిరంగ సభ నుంచి తిరిగి హైదరాబాద్ వస్తున్న క్రమంలో లాస్య నందిత రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. అదే వేగంతో వెళ్లి ట్రాఫిక్ నియంత్రిస్తున్న హోంగార్డులను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే తలకు గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఓ హోంగార్డు అక్కడికక్కడే చనిపోగా మరొకరిని ఆసుపత్రికి తరలించారు.



వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు కారు ప్రమాదానికి గురైంది అంటే అతివేగం, నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ కారణం అవ్వచ్చు అని అనుకుంటున్న. (వాస్తవ కారణాలు తెలియదు)

కారణాలు ఏమైనప్పటికీ ఎంతో భవిష్యత్తు ఉన్న యువ ఎమ్మెల్యే అకాల మరణం బాధాకరం.

# భైంసా తాత్కాలిక డాక్టర్ పోస్టుకు దరకాస్తులు

నిర్మల్ ఫిబ్రవరి 23(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోనీ భైంసా దవాఖానలో పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఒప్పంద ప్రాతి పాదికన బస్తీ దవాఖాన భైంసా లో వైద్యాధికారి పోస్ట్ (01)భర్తీ చేయడానికి ఎం.బి.బి.ఎస్ అర్హత కలిగి తెలంగాణ మెడికల్ బోర్డు రిజిస్ట్రేషన్ కలిగి పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు ఈనెల 23 నుండి 26 వరకు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము ,సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయము నిర్మల్ లో దరఖాస్తు చేసుకోవలన్నరు. దరఖాస్తును నుండి డౌన్లోడ్ చేసుకోనీ.సమర్పించాలని నిర్మల్‌జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు

# విశ్వకర్మ పథకంలో కులవృత్తుల దరఖాస్తు చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

నిర్మల్ ఫిబ్రవరి 23(తరణం బ్యూరో) కులవృత్తుల వారు దరఖాస్తులు చేసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు ప్రదాన మంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కులవృత్తులు చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద 5 శాతం వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని తెలిపారు. వివిధ కుల వృత్తులు చేసుకునే వారికి శిక్షణ, మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవాళ్ళు వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా నైపుణ్యాలను ఇంకా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ పథకంలో 18 రకాల చేతివృత్తుల .పనులువెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని,అన్నారు కుటుంబంలో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నరు లబ్ధిదారులు మీసేవ కేంద్రాలు, గ్రామ, వార్డు పంచాయతీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా చేసుకొచ్చని వివరించారు పథకంలో మొదటి విడతగా లక్ష రూపాయల రుణం మంజూరు




చేయబడుతుందని ఋణ మొత్తాన్ని18 నెలల్లోగా చెల్లించాలని రెండో విడతలో 2 లక్షల వరకు రుణం మంజూరు చేయబడుతుందని, ఈ మొత్తాన్ని 30 నెలల్లో చెల్లించాలని తెలిపారు. ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు ప్రాథమిక శ్రేణిలో భాగంగా గుర్తించబడిన నైపుణ్య కేంద్రాలలో వారం రోజులు శిక్షణ ఇవ్వబడుతుందనీ. తెలిపారు ఈ శిక్షణలో లబ్ధిదారులకు రోజుకు 500 చొప్పున వేతనం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ డి ఎఫ్ ఓ నవీన్ కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ నర్సింహ రెడ్డి, ఎల్ డి ఎం చంద్రశేఖర్, పి డి మెప్మ సుభాష్, అధికారులు, వివిధ రకాల చేతివృత్తుల వాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్...



ఖానాపూర్ ఫిబ్రవరి 23(తరణం బ్యూరో)సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకర మని నాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాస్య చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతి చెందడం కంటోన్మెంట్ నియోజకవర్గానికి తీరనిలోటన్నారు నీతి నిజాయితీకి మారుపేరు గాంచిన స్వర్గీయ ఎం ఎల్ ఏ సాయన్న వారసురాలిగా గెలిచినా కొన్నలకే మృతి కలచి వేసింది అని అన్నరు

# అత్యుత్తమ పనితీరు కనబరచిన సిబ్బందికి "వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు

## ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

కడప ఫిబ్రవరి 23 (తరణం క్రైమ్ రిపోర్టర్) పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముగ్గురు సివిల్, స్పెషల్ బ్రాంచ్, ఎస్.ఈ.బి నుండి చెరొక సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో కీలకమైన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె.ప్రతాప్ (హెచ్.సి 139) ను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలోని విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచడం అభినందనీయమన్నారు.ఎన్నికల నేపథ్యంలో బద్వేలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పి.పి కుంట చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో ఆర్.టి.సి బస్సులో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 45 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ ఎల్.అమరేశ్వర్ రెడ్డి( పి.సి 2519 ) ని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఇటీవల పుదుచ్చేరి కి చెందిన మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న 318 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్ కె.విశ్వనాధ్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో లో విధులు నిర్వర్తిస్తూ అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నిందితులతో పాటు భారీగా మద్యం స్వాధీనం చేసుకోవడం పట్ల జిల్లా ఎస్.పి



ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు.ముద్దనూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె.రమేష్ కుమార్ 2016 సంవత్సరంలో జరిగిన ఓ హత్య కేసులో ముద్దాయిలకు ప్రొద్దుటూరు సెకండ్ ఏ.డి.జె కోర్టు యావజ్జీవ శిక్ష, జరిమానా విధించడంలో కీలక పాత్ర పోషించారు. సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరయ్యేలా చేసి త్వరితగతిన నేర నిరూపణ చేయడంలో అత్యుత్తమ పనితీరు కనబరచారు. రమేష్ కుమార్ ను జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఇటీవల ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 15 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు దొంగ ను అరెస్ట్ చేసిన కేసులో ఎం.తిరుమలయ్య(పి.సి 1359) కీలక పాత్ర పోషించారు. తిరుమలయ్య ను జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు.'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్.పి ఆకాంక్షించారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, ఫిబ్రవరి 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గురువారం నిర్వహించిన ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, కొల్లూరు యాదగిరి, దాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి

## -జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్
## -25న ఉదయం 10:30 గంటల నుంచి 01:30 గంటల వరకు పరీక్ష నిర్వహణ
## -జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాల్లో హాజరుకానున్న 23,806 మంది అభ్యర్థులు

కడప, ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో): ఈనెల 25వ తేదీన జరిగే గ్రూప్- 2 పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ఏపీపీఎస్సీ, గ్రూప్- 2 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై.. రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... ఈ నెల 25న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్- 2 సర్వీసెస్ (స్క్రీనింగ్ టెస్ట్)ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షను జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించేందుకు సంబందిత అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈనెల 25వ తేదీన ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి 01:30 గంటల వరకు పరీక్ష జరుగుతోందని.. జిల్లా వ్యాప్తంగా 23,806 మంది అభ్యర్థులు పరీక్షకు రాయనున్నారన్నారు. జిల్లాలోని 67 పరీక్ష కేంద్రాలకు గాను.. 17 మంది రూట్ ఆఫీసర్లు (జిల్లా స్థాయి అధికారులు), 67 మంది లైజన్ ఆఫీసర్స్ (మండల స్థాయి అధికారులు)లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా చిన్న తప్పు జరగకుండా పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని పరీక్ష కేంద్రాల




వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఇన్విజిలేటర్స్ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, అన్ని కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, టేబుల్స్ ఏర్పాటు లాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసిల్దారులు బాధ్యతగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకునేందుకోసం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రాలలోకి అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలన్నారు. పరీక్ష సమయం పూర్తి అయిన తర్వాతనే బయటకు పంపించాలన్నారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవన్నారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలా ఏర్పాట్లు చేయాలని డిఆర్వో ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రెటరీ (మానిటర్) ఎన్. ప్రమీల, సెక్షన్ ఆఫీసర్ విజయ నిర్మల, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# కావాలి వారి వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (తరణం ప్రతినిధి):వికారాబాద్ రోడ్డు, అరుణ గార్డెన్ లో కావలి లక్ష్మి మల్లేష్ యాదవ్ ద్వితీయ కుమారుడు పాండు యాదవ్ తో కీరవెల్లి వాస్తవ్యులు, వోల్కే పద్మ కాశయ్య ల ప్రథమ పుత్రిక మల్లీశ్వరి వివాహము గురువారం ఘనంగా జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన వధూవరులను చిలకా గోరింక లాగా నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ కలిసి ఉండాలని ఎన్ని కష్టాలు, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఒకరికొకరు తోడుగా నీడగా నిలవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింలు యాదవ్, భాస్కర్ యాదవ్ కుటుంబ సభ్యులు, కావలి యాదయ్య యాదవ్, కావలి శ్రీశైలం యాదవ్, కావలి రాకేష్ యాదవ్, కావలి కిరణ్ యాదవ్, బంధుమిత్రుని కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# టిడిపి లో చేరిన వైసిపి నాయకులు

## -టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి గారి ఆధ్వర్యం లో
## -ఆహ్వానించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

కడప ఫిబ్రవరి 23 (తరణం విలేకరి)కడప నగర ప్రముఖ వైసిపి నాయకులు అఫ్సర్ ఖాన్ వైసిపి సీనియర్ నాయకుడు (అల్లాల్ ఖాన్ సోదరుడు),మాజీ కార్పొరేటర్ రాజగోపాల్ రెడ్డి, ఎం డి హెచ్ నవీద్ సోదరుడు మహమూద్, పై రజ్ లయన్ మన్సూర్ ఖాన్ ,చెన్నం



సెట్టీ మురళి,జావేద్,జమాల్, షఫీ, షబ్బీర్ , తౌసిఫ్,జనవి కాస్ తాహిర్, కత్తి రవి,తదితర ముఖ్య నాయకులు హైదరాబాద్లో చంద్రబాబు నాయుడు నివాసం నందు టిడిపిలో చేరారు. టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు కండువా కప్పి ఆహ్వానించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

### -గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా



కడప, ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికి సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రత్యక్ష నిదర్శనం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ బాష అన్నారు.శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా... 4/2, సచివాలయం 4 వ డివిజన్ ఇంచార్జీ ఆర్.వి.రమణ ఆధ్వర్యంలో ఆర్.కె.నగర్ ప్రాంతంలో పలు వీధులు, ప్రాంతాల్లోని నివాసాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర

ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 4 వ డివిజన్ ప్రజలు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా, పెద్ద ఎత్తున ఊరేగింపుతో సాదర స్వాగతం పలికగా... రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఇంచార్జీ, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.భూసంద్ర ప్రభా అనే మహిళ తన కుటుంబానికి ఎంతో లబ్ది చేకూరిందని పింఛన్ కోసం దూర భారం వెళ్లే వారిమని ఇప్పుడు వాలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేసింది. అలాగే జగనన్న ఇంటి స్థలం, నిర్మాణానికి నగదు జగనన్న అమ్మ ఓడి, వైఎస్ ఆర్ ఆసరా పథకాల ద్వారా రూ. 08 లక్షల 77 వేల 904 లు లబ్ధి పొందామని ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా ఉంటామని ఆనందం వ్యక్తం చేసింది.గాలి లక్ష్మీదేవి అనే మహిళ మన జిల్లా ముద్దుబిడ్డ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి మా కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేసారు. ఇందులో వైఎస్ ఆర్ సున్నా వడ్డీ (రైతు), వైఎస్ ఆర్ రైతు భరోసా, వైఎస్ ఆర్ సున్నా వడ్డీ (డ్వాక్రా), వైఎస్ ఆర్ ఆసరా, జగనన్న అమ్మ ఓడి, వంటి పథకాల ద్వారా రూ. 1 లక్షల 35 వేల 966 లు లబ్ధి చేకూరిందని దీంతో మా కుటుంబం అంతా సంతోషంగా ఉన్నామని, మా చల్లని దీవెనలతో ఇలాంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. షేక్ సత్తార్ అనే తనకు తన కుటుంబానికి వైఎస్ ఆర్ ఆరోగ్య శ్రీ, వైఎస్ ఆర్ ఆరోగ్య ఆసరా, జగనన్న అమ్మ ఓడి, పింఛన్ కానుక వంటి పథకాల ద్వారా లబ్ధిచేకూరిందని అలాగే దాదాపు ఆరు లక్షల విలువచేసే ఇంటి స్థలం, ఇల్లు నిర్మించుకోవడానికి రూ.2 లక్షల 21 వేల 235 లు రాష్ట్ర ప్రభుత్వం అందించిందని త్వరలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం సహాయం అందించలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కలకాలం రుణ పడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ క్యాలెండర్ ప్రణాళిక ప్రకారం పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు.అనంతరం ఆర్కే నగర్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన డిప్యూటీ ముఖ్య మంత్రి అంజాద్ బాషా.ఈ కార్యక్రమంలో స్థానిక 4వ డివిజన్ ఇంచార్జి ఆర్.వి. రమణ, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, విజయ్ కిషోర్, అబ్దుల్ రౌఫ్, లక్ష్మీనారాయణ, షఫీఉల్లా, నాయకురాలు సనీమ సుల్తాన్, నారాయనమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాలమ్మ నిత్య మహా అన్నదాన ప్రసాదంలో పాల్గొన్న - కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



(విశాఖపట్నం.ఫిబ్రవరి23, తరణం ప్రతినిధి)విశాఖ దక్షిణ నియోజకవర్గం 35,వ వార్డులో స్వయంభుగా వేలిసిన శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి నిత్య శుక్రవారం మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన స్థానిక 35,వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు విచ్చేసి ప్రజలందరూ చల్లగా ఉండాలని అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరికి కూడా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తదనంతరం అమ్మవారికి నివేదించిన మహా అన్నదాన ప్రసాదాన్ని భక్తులకు అయన చేతులమీదుగా స్వయంగా వడ్డించడం జరిగినది,ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బత్తి మంగరాజు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# కృష్ణా కళాశాల ప్రత్యేక జాతీయ సేవా శిబిరం ప్రారంభం




(విశాఖపట్నం.ఫిబ్రవరి23, తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి.యస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -4 ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొని అతిథి

ఉపన్యాసం చేస్తూ విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కళాశాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెల కట్టలేనిదని ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ యస్ .హరనాథ్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రాయి విజయబాబు మాట్లాడుతూ సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు,సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుందని అన్నారు . ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ చెప్పారు.కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ -4 స్థానిక రెల్లి వీధి ని దత్తత తీసుకుని ఈ వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరం ఇక్కడ నిర్వహిస్తున్నామని, విద్యార్థులు(వలంటీర్లు) రోజూ ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవలందిస్తామని , ఇంటింటికీ వెళ్లి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ పూల

ఉమామహేశ్వరరావు అన్నారు.ప్రత్యేక శిబిరాలతో సామాజిక చైతన్యంమూఢ నమ్మకాలపై చైతన్యవంతం చేస్తామని. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరిస్తామని. తాగునీటి వనరులను ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి క్లోరినేషన్ చేస్తామని. వైద్య, శిబిరాలు నిర్వహిస్తామని.,బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తామని, ప్రభుత్వ పథకాలు పొందడంపై అవగాహన కల్పిస్తామని. ఓటరుగా పేరు నమోదు చేసుకోవడం, ఓటు విలువ తెలియజేయడం, ఉన్నత లక్ష్యాలు, సమాజానికి మేలు చేసే వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎంపిక చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తామని జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోల

ఉమామహేశ్వర రావు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.వి .ప్రతాప్ , డాక్టర్ బి. లక్ష్మి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్వాక్రా బజార్ గొప్ప ప్రారంభం

### -డ్వాక్రా మహిళలు మరియు చేనేత కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులు నేరుగా తయారీ ధరలకే అమ్మకాలు

### -మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలి





గుంటూరు ఫిబ్రవరి 23( తరణం ప్రతినిధి )గుంటూరు లోని మున్సిపల్ హైస్కూలు ఆవరణలో శుక్రవారం ఏర్పాటు అయిన డ్వాక్రా బజార్ స్టాళ్ళ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాలగంగాధరతిలక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్వాక్రా మహిళా సంఘాలు పొదుపు కార్యక్రమాల నుంచి ఆర్థిక శక్తి గా రూపొందాలని కోరారు. ఇందుకు యిటువంటి డ్వాక్రాబజారులు యెంతగానో దోహదపడతాయని అన్నారు. వినియోగదారులకు నేరుగా తమ ఉత్పత్తులు అందించడం వీటి ద్వారా వీలవుతుందని యిందువల్ల మహిళా సంఘాలకు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.. గుంటూరు నగర ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు డ్వాక్రాబజారు ను సందర్శించి మహిళా సంఘాల, చేతివృత్తుల సంఘాల ఉత్పత్తులను కొనుగోలుచేసి ప్రోత్సహించాలని తిలక్ విజ్ఞప్తి చేశారు. నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి డా. జి అనిత డ్వాక్రా స్టాళ్ళను ప్రారంభించారు. ప్రతి స్టాలును సందర్శించి ఆయా ఉత్పత్తులను డా. అనిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, డ్వాక్రా మహిళల పొదుపు కార్యక్రమాలు, అనంతర దశలో ఆర్థిక శక్తిగా యెదగడం వంటి అంశాల పై పరిశీలనాత్మక నివేదికలు రూపొందించినట్లు ఆమె తెలిపారు.అవర్ స్టేట్ అవర్ లీడర్ వై.ఎస్.ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ జి. శాంతమూర్తి మాట్లాడుతూ మహిళాసాధికారిత దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును అందుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు.డ్వాక్రా బజార్ నిర్వాహకులు కోట దేవకీ దేవి, పరుచూరి సాయి, చీమకుర్తి ఉమా మహేశ్వరావులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన ఉత్పత్తులతో 80 స్టాళ్ళను యేర్పాటు చేసినట్లు తెలిపారు. డ్వాక్రా బజార్ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 21 వరకు నెల రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ రైతుఉద్యమానికి సంఘీభావంగా కడపలో ఆందోళన.

### -మోడీ కపటప్రేమ నమ్మేస్థితిలో రైతులులేరు.

### -గ్రామీణప్రజల సమస్యలపై ప్రజాఉద్యమం నిర్మిస్తాం.

### -ఢిల్లీ కాల్పుల్లో అమరుడైన శంభోకరన్ సింగ్ కు అఖిలపక్షం నివాళి.

### -సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.






కడప , చిన్న చౌక్, ఫిబ్రవరి-23-(తరణం విలేఖరి )- ఫిబ్రవరి 23వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు కడప స్థానిక పాతబస్టాండ్ మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్ నందు ఢిల్లీ రైతుఉద్యమంలో అమరుడైన శంభోకరన్ సింగ్ కు వామపక్ష పార్టీలు, అఖిలపక్ష పార్టీలు సంయుక్తంగా నిరసన ఆందోళన నిర్వహించి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కడపజిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జనతాదళ్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ... 2020 లో ఢిల్లీకేంద్రంగా ఐక్య రైతు సంఘాలసమాఖ్య ఆధ్వర్యంలో స్వామినాథం కమిషన్ సిఫారసుల అమలు చేయాలని ఒక ఏడాదిపాటుపైగా దేశరాజధానిలో వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన రైతాంగం కఠోరఉద్యమం నిర్వహించిన ఫలితంగా, రైతుల ప్రాణార్పణతో దిగివచ్చిన కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం రైతుసంఘాల నాయకులతో చర్చలుజరిపి, పార్లమెంటులో తెచ్చిన రైతువ్యతిరేక మూడు నల్లచట్టాలను వెనక్కు తీసుకున్నదని, స్వామినాథ్ కమిషన్ ప్రధాన సిఫారసులైన రైతులు పండించిన పంటలకు కనీస మద్దతుధర, పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం ప్రభుత్వం చట్టబద్ధంగా కల్పించాలని, దేశీయ రైతులు పండించిన ఆహారఉత్పత్తులు మార్కెట్ చేసుకోవటానికి అనుగుణంగా, విదేశీ ఆహార ఉత్పత్తుల దిగుమతిపై చట్టపరమైన ఆంక్షలు ఉండాలని, దేశ ప్రజలకు తిండిపెట్టే రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం ఏర్పాటుచేయాలని, జాతీయ ఆహారభద్రత వ్యవహారాల కమిషన్ సిఫారసు మేరకు 32 రకాల ఆహార ధాన్యాలపై నూటికి 80% సబ్సిడీ ప్రభుత్వాలు ఇవ్వాలనిచెప్పిన సిఫారసులన్నీ అమలుచేస్తామని నరేంద్రమోడీ ప్రభుత్వం హామీఇచ్చి ఐదుసంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో మలివిడత రైతుఉద్యమం ప్రారంభం కావడంతో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం గత ఉద్యమ గుణపాఠాలు తీసుకోకుండా, ఇచ్చినహామీలు నిలబెట్టుకోకుండా నిస్సిగ్గుగా రైతుఉద్యమాన్ని కేంద్రప్రభుత్వ బలగాలతో అణచివేయ చూడడం దురదృష్టకరమన్నారు. దేశ సరిహద్దుల్లో శత్రుసైన్యాలపై ప్రయోగించే కేంద్రప్రభుత్వ బలగాలను దేశపౌరులపై దేశప్రజలకు తిండిపెట్టే రైతులపై నిరంకుశంగా దాడిచేయడం మోడీపతనానికి ప్రారంభ సూచిక అన్నారు. లాఠిచార్జి చేయటం, భాష్పవాయువు వదలడం, లబ్బర్ బుల్లెట్లు వాడటం, సరిహద్దుల్లో ఉపయోగించే ఆధునిక డ్రోన్ లను రైతుఉద్యమంపై ప్రయోగించడం, ఫైరింగ్ చేయటం, రైతుల ప్రాణాలను బలితీసుకోవడం చూస్తుంటే మోడీ బిజెపి ప్రభుత్వం దేశప్రజలపై యుద్ధంప్రకటించిన తీరుగాఉందని మోడీ 68శాతం దేశప్రజలను, గ్రామీణ రైతాంగాన్ని విస్మరించి ఒక్క శాతంకూడాలేని కార్పొరేట్ సంస్థల యజమానులకు ప్రజలందరి ఉమ్మడి సంపద అయిన ప్రకృతి సహజసంపదను దోచిపెట్టడానికి తద్వారా కిడ్ ప్రోకో విధానంతో వారినుండి వేల, లక్షలకోట్లు ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో ఎన్నికల అవినీతిని చట్టబద్ధత చేయటం, దానిని సుప్రీంకోర్టు తిరస్కరించి కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని అభిశంచడం జరగడంతో బిజెపి ప్రభుత్వానికి పెద్ద చంపపెట్టుగా నిలిచిందన్నారు. స్వామినాథంకు భారతరత్న బిరుదుఇచ్చి స్వామినాథ కమిషన్ సిఫారసులు ఆచరణలో అమలు చేయకుండా తిరస్కరించి రైతులపట్ల మోడీ కపటప్రేమ నమ్మేపరిస్థితిలో రైతులులేరని అన్నారు. గ్రామీణప్రజల సమస్యలపై ప్రజాఉద్యమం నిర్మిస్తామని మోడీకి, మోడీకి ఊడిగంచేసే జనసేన, టిడిపి, వైసిపిలకు ప్రజలు వారి రాజకీయ చైతన్యంతో బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని దానికి ముహూర్తం 2024 ఏప్రిల్ లో జరగబోయే దేశ 18వ సార్వత్రిక ఎన్నికలు కాబోతున్నాయన్నారు. సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రామ్మోహన్, జిల్లాకమిటీ సభ్యులు వి.అన్వేష్, కె .శ్రీనివాసులు రెడ్డి, బి. దస్తగిరిరెడ్డి, సిపిఎం నాయకులు జి.ఓబులేసు, చంద్రారెడ్డి , రాజేంద్ర, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఎల్ .నాగ సుబ్బారెడ్డి, బాదుల్లా, వెంకటశివ, భాగ్యమ్మ , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమం చేస్తే లాటీలతో రైతుల ప్రాణాలు తీస్తారా

## ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు




రాజంపేట. ఫిబ్రవరి.23 (తరణం ప్రతినిది)కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా అన్నమయ్య జిల్లా రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి రైతు ఉద్యమం కోసం ప్రాణాలను అర్పించిన 24 ఏళ్ల సుభాన్ సింగ్ కి జోహార్ లర్పించి,జోహార్ సుభాన్ సింగ్ అని నినాదాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ వినాదాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి ఈ. సికిందర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం కూడా చిత్తశుద్ధి లేదని, 2014వ సంవత్సరంలో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాను అని చెప్పి ఇప్పటికీ పదేళ్లు అయిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు కానీ రైతు ఆత్మహత్యలు రెట్టింపు అయినాయని, మోదీ పరిపాలన ను పసిగట్టిన జాతీయ రైతు సంఘాలు 2020 సంవత్సరంలో 13 నెలల పాటు వ్యవసాయ మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయగా జాతీయస్థాయిలో రైతు సంఘాలకు మద్దతు పెరుగుతున్న సమయాల్లో కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని పసిగట్టిన ప్రధానమంత్రి మోడీ వ్యవసాయ మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నాననీ, జాతికి క్షమాపణ చెబుతున్నానని, మోడీ చెప్పడం జరిగిందన్నారు. అయితే అప్పుడే జాతీయ రైతు సంఘాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని,ఉద్యమం సమయంలో రైతులపై పెట్టిన కేసులు కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, లేనిచో ఉద్యమం దశ నివారీగా మా డిమాండ్లు నెరవేరేంతవరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని అప్పుడే చెప్పడం జరిగిందనన్నారు. అయితే మోడీ ప్రకటించి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయలేదనీ, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు ఏ ఒక్కటీ కూడా అమలు చేయలేదనీ ఈనెల 13వ తేదీన మళ్లీ రెండోసారి జాతీయ రైతు సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునివ్వడం జరిగిందన్నారు. 13వ తేదీ నుండి రైతుల్ని ఢిల్లీకి చేరనివ్వకుండా అనేక రూపాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులకు అనేక మందికి గాయాలు అయినాయనీ గురువారం 24 సంవత్సరాల వయసుగల యువరైతును కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందనీ, ఉద్యమం కోసం చిన్న వయసులోనే ప్రాణాలను అర్పించిన యువ రైతుకు లాల్ సలాం అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు. పరమయ్య, సుబ్రహ్మణ్యం, కాసిం సాహెబ్,ఈశ్వరయ్య, వెంకప్ప, షబ్బీర్ భాష, ఎస్ టి యం మున్నా, శివ, నన్నే సాబు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మున్నా, ఆనంద్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థ ఆదర్శనీయం

## - ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 23(తరణం విలేఖరి) : గ్రామ, వార్డు సచివాలయ సేవలతో ప్రభుత్వ పరిపాలనలో నూతన ఒరవడి సృష్టించిందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎంపీపీ వీరనారాయణ రెడ్డి తో కలిసి వాలంటీర్ల సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కుల, మత పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ అందించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతిభ చూపిన వాలంటీర్లకు సేవ వజ్ర, సేవ రత్న, సేవ మిత్ర పురస్కారాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీపీ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, తహసిల్దార్ శ్రీనివాసులు, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రాయపురెడ్డి నరసింహారెడ్డి, డైరెక్టర్ సుబ్రమణ్యం, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, బసిరెడ్డి దుగ్గిరెడ్డి తో సహా సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్ గా మాధవిలత బాధ్యతలు



సిద్దవటం ఫిబ్రవరి 23(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండల డిప్యూటీ తహసీల్దార్ గా మాధవీలత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కడప కలెక్టరేట్ లో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న మాధవిలత బదిలీపై సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం సద్వినియోగం చెసుకుందాం.

## డాక్టర్ కిషోర్ రెడ్డి

రాయచోటి ఫిబ్రవరి 23 తరణం ప్రతినిధి కలకడ మండలం ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్ వి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం గురించి వైద్యాధికారి మాట్లాడుతూ నిరుపేదలకు ప్రతి గ్రామంలో వైద్యశాల అందించడం గ్రామ ప్రజలకు ఇది ఒక వరం లాంటిదని 50 సంవత్సరములు పైబడిన వారికీ అసంక్రమమైనవ్యాధులు బిపిలు. షుగర్ వ్యాధులు. కిడ్నీ వ్యాధులు పెరాలసిస్ వ్యాధులు అంగవైకల్యం కలిగిన వారికి ఈ ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని వైద్యాధికారి గారు తెలిపారు. మొత్తం ఓ.పి.92. గర్భవతులు 04 హైపర్ టెన్షన్ 14 దయాబెటిస్ 09 హైపర్ టెన్షన్ మరియు దయాబెటిస్ 19 జనరల్ ఓపి 46 మొత్తము 92 మంది హాజరైనారు . వైద్యాధికారి చెరువు ముందర పల్లెలో కొత్త న్యూ లెప్రసికేషన్ సందర్శించి మందులు ఎలా తింటుంది వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు అక్కడ ఎం ఎల్ హెచ్ పి లావణ్య ను అడిగి తెలుసుకున్నారు.)ఈ కార్యక్రమంలో ఎం. పి. హెచ్. ఈ. ఓ.జి.జయ రామయ్య ఎం ఎల్



హెచ్ పి బి అశ్విని ఆరోగ్య కార్యకర్తలు బి.లక్ష్మి ర్.శివ ప్రసాద్ బాబు. డేటా ఎంటర్ రోజా పైలెట్ రమేష్ బాబు ఆశకార్యకర్తలు ఎం రామలక్ష్మి బాయి సుశీలబాయి పాల్గొన్నారు.

# వైసిపి నుండి వలస వచ్చిన నాయకులకు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదు

## పక్క పార్టీ నుండి వచ్చి టిడిపి ని కబ్జా చేయాలని ప్రయత్నం...
## రాష్ట్రభవిష్యత్తుకు చంద్రబాబు గ్యారంటీ
## నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు నేను గ్యారంటీ
## .రాయచోటి టిడి పి ఇన్ చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి

అన్నమయ్య ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ మండల నాయకులు, శ్రేయోభిలాషులతో కలసి సంబెపల్లి మండలం శతమానంభవతి కల్యాణ మండపం లో శుక్రవారం రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్. రమేష్ కుమార్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో తెలుగుదేశం పార్టీ కి రాయచోటి నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచిన వ్యక్తి సుగవాసి పాలకొండ్రాయుడేనన్నారు. అప్పటినుండినేటి వరకు పార్టీ బరువు భాధ్యలు బుజస్కందాలపై మోసిన వ్యక్తిని నేనే...మీరంతా పార్టీ గెలుపు కోసం పనిచేసే కార్యకర్తలు, నాయకులే కాదు నా ఆత్మీయ బంధువులు...చంద్రబాబు చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఇల్లు తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్లా..డబ్బులు పెట్టి తప్పుడు సర్వేలు చేయించి అధిష్టానానికి చేరవేశారు..పార్టీని నమ్మి పనిచేసిన వారిని ప్రక్కన పెట్టి డబ్బు సంచులకు వచ్చాయని టిక్కెట్ కేటాయిస్తే పార్టీకి చెడ్డపేరు రాదా..ఎ పార్టీ నుండి వచ్చిన వారినైనా ఆహ్వానించి పార్టీ గెలుపు కోసం కృషిచేయమని అధికారంలోకి వచ్చాక వారికి తగిన పదవులు ఇవ్వండి..గ్రామ గ్రామాన సభలు నిర్వహించి పార్టీ భలోపేతానికి




కృషిచేయండి..వైసిపి నుండి వచ్చిన వారికి టికెట్ కేటాయిస్తే మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు.ఏది ఏమైనా ఎన్నికల బరిలో నిలవడం ఖాయం..అన్నారు.ఎన్ని ఇబ్బందులు పెట్టిన అధికమిస్తాం, పార్టీ గెలుపుకోసం పనిచేస్తాం...వేల రూపాయలు ఖర్చు పెట్టి ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్న పార్టీ వైసిపి...సొంత చెల్లెలు రోడ్డెక్కి తన అన్న గురించి విమర్శించే పరిస్థితి వచ్చిందంటేనే అర్థమవుతుంది రాష్ట్రంలో వైసిపి పార్టీ పరిస్థితి ఏంటో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు..నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి అధికారి వైసిపికి దాసోహం...

అందరం ఐకమత్యంగా పని చేద్దాం రాబోయే ఎన్నికలలో వైసిపి ని ఒడిద్దాం..అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్త లు, ప్రజలు,, తదితరలు పాల్గొన్నారు.

# రైతులపై కాల్పులను ఖండిస్తూ కేంద్ర కార్మికసంఘాల నిరశన

## -రైతు పంటలకు మద్దతు ధర చట్టం చేసేంతవరకు పోరాడతామని హెచ్చరిక.
## -ఎ ఐ టి యు సి, సిఐటియు.

కడప, చిన్న చౌకు, ఫిబ్రవరి- 22-(తరణం విలేఖరి)-ఢిల్లీ సరిహద్దుల్లో మద్దతుధర చట్టంచేయాలని, రెండేళ్లక్రితం రైతులకు క్షమాపణలు చెపుతూ మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోరాటం సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రెండవదఫా రైతాంగం మొదలుపెట్టిన ఉద్యమంపై హర్యానా బిజెపి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించడంవల్ల 23 ఏళ్ల యువరైతు మృతి చెందిన ఘటనపై బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ శుక్రవారం ఎ ఐ టి యు సి, సిఐటియు కడప నగరకమిటీల ఆధ్వర్యంలో సెవెన్ రోడ్స్ దగ్గరవున్న కడప ఆర్డీవో ఆఫీస్ వద్ద నిరసనధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ ఐ టి యు సి జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి మనోహర్ లు మాట్లాడుతూ కరోనాసమయంలో రైతుల భూములను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెపుతూ మోడీ తీసుకొచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతాంగంచేసిన 15 నెలలు పోరాటాల సందర్భంగా మోడీప్రభుత్వం దేశ రైతాంగానికి క్షమాపణలు చెబుతూ ఇచ్చినహామీలు మూడేళ్లు గడుస్తున్నా అమలుచేయలేదని, కాబట్టే రైతాంగం రెండవదఫా పోరాటాలకు దిగాల్సిన పరిస్థితులకు మోడీ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. గత పదిఏళ్ల కాలంలో మోడీ విధానాల ఫలితంగా 1,60,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, పంటలకు గిట్టుబాటుధర చట్టం చేసిఉంటే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదని ఆవేదన వ్యక్తంచేశారు. హర్యానా బిజెపి ప్రభుత్వం ఢిల్లీకి శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతాంగంపైకి పోలీసులను ప్రయోగించి అంతర్జాతీయ సమాజం నిషేధించిన పెల్లెట్స్ వంటి ఆయుధాలను, భాష్ప వాయు గోళాలను రైతులపై విసరబట్టే 200 మంది రైతులు గాయపడి, అనేకమంది చూపు కోల్పోయారని, ముగ్గురు రైతులు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నారని, శుభ్ కరణ్ సింగ్ అనే 23 ఏళ్ల యువరైతు ప్రాణాలు వదిలాడని, ఇవి సాధారణ




మరణాలు కావని, మోడీ ప్రభుత్వ హత్యలని విమర్శించారు. రైతులపై బీజేపీ ప్రభుత్వంచేస్తున్న క్రూరమైన అణిచివేత దేశప్రజలకు తెలియకుండా పంజాబ్, హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో ఇంటర్నెట్ ను బందు చేశారని, 43 లక్షలకోట్ల విలువచేసే వ్యవసాయ రంగాన్ని అంబానీ, అదానివంటి కార్పోరేట్ స్నేహితులకు అప్పగించేందుకే మోడీ దొడ్డిదారిన నల్లచట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దేశ ప్రజలందరూ అన్నంపెట్టే రైతాంగానికి మద్దతుగానిలిచి మోడీ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ టి యు సి జిల్లా డిప్యూటీ సెక్రెటరీ బాదుల్లా, సిఐటియు జిల్లాఅధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, ఎ పి రైతుసంఘం జిల్లాకార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి అన్వేష్, ఎ ఐ టి యు సి నగర ప్రధానకార్యదర్శి ఉద్దె మద్దిలేటి, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్యలు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగాసురేష్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి ఎం. ఓబులేష్, ఎ పి రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జిల్లా నాయకుడు యానాదయ్య, ఎ ఐ టి యు సి కడప నగరనాయకులు రామారావు, నాగిరెడ్డి, నారాయణ, సుబ్బరాయుడు, అంకుశం, సిఐటియు నగర నాయకులు సుంకర రవి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో టీడీపీలోకి వీపీఆర్... తేదీ ప్రకటన తరువాయి

## వేమిరెడ్డి తో భేటీ అయిన మాజీ మంత్రి నారాయణ

నెల్లూరు ఫిబ్రవరి 23(తరణం బ్యూరో )వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి...రాజ్యసభ సభ్యత్వానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు.. మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ అగ్రనేతలతో వెళ్లి మర్యాదపూర్వకంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి వేమిరెడ్డి స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో డాక్టర్ నారాయణతో పాటు టీడీపీ అగ్రనేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తెలుగుదేశంపార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ముఖ్య నేతలందరూ పార్టీకి వీడేందుకు ప్రధాన కారణం...జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనేనని తెలిపారు. ఈ రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతోందని విమర్శించారు. ఎవరు కూడా డబ్బుల కోసం రాజకీయాల్లోకి రారని...గౌరవం కోసం వస్తారని...అలాంటి గౌరవం లేని దగ్గర ఎందుకు ఉండడం అన్న ఉద్దేశంతోనే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బయటకు వచ్చేశారన్నారు. తమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు...ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నేతలందరం వేమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి టీడీపీలో చేరాలని ఆహ్వానించడం జరిగిందన్నారు. అందుకు వేమిరెడ్డి పాజిటివ్ గానే ఉన్నారని... త్వరలోనే తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీలో వారికి గౌరవం ఉండేలా చూస్తామని... అందరి సహకారం అందిస్తామని చెప్పారు. టీడీపీ



బలోపేతమే లక్ష్యంగా ముందుకు కదలుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తాళ్లపాక రమేష్, టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్, సూళ్లూరుపేట ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం, కోవూరు ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, మాలేపాటి సుబ్బానాయుడులతో పాటు ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

24.02_Thur-Tharanam 1-8.qxd 2/23/2024 7:35 PM Page 8



# రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలను కఠినతరం చేయాలి..

**-జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై సిటిజన్ పోలీసింగ్ వాట్సప్ నెం: 9542800800 కు కంప్లైంట్ చేయవచ్చు**





కడప, ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో) : ప్రయాణీకుల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ వి.విజయ్ రామరాజు తోపాటు కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ సుధాకర్, కమిటీ మెంబర్ కన్వీనర్%ఉ% డిటీసీ మీరా ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని... సంబందిత ఇంజనీరింగ్ , ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడంబస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి వాహనాలు నడిపేవారిని ఎవరు గమనించినా.. అలాంటి వారి వాహనం నెంబరు కనిపించేలా ఫోటో తీసుకుని.. సిటిజన్ పోలీసింగ్ వాట్సప్ నెంబర్ : 9542800800 కు కంప్లైంట్ చేయాలని.. కంప్లైంట్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇలా రహదారుల భద్రత కోసం ప్రజల సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి. సీఈవో సుధాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో, మానవతా స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమీటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి లోకి డాక్టర్ ఎస్. ఎం. డి తాహిర్

**-కండువా కప్పి ఆహ్వానించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు**



కడప ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో)హైదరాబాదులోని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి నివాసంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సామాజిక సేవకుడు డాక్టర్ ఎస్.ఎం.డి తాహిర్ టిడిపి లోకి చేరారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కండువా కప్పి టిడిపి లోకి ఆహ్వానించారు.

# రేపు సత్యనారాయణ స్వామి వ్రతం.

**శ్రీ లక్ష్మీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో.**



కడప, కార్పొరేషన్ ఫిబ్రవరి 23(తరణం విలేఖరి) మాఘ మాస పౌర్ణమి సందర్భంగా గడ్డి బజార్ లో ఉన్న శ్రీ లక్ష్మి సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు శనివారంఉదయం 7.30 నిమిషములకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పాటు చేసినట్లు ఆలయ వంశ పారం పర్య అర్చకులు విజయభట్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు. పౌర్ణమి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటే గురుదశ దోషాలుపోయి గురు అనుగ్రహం పొందుతారని అర్చకులు విజయభట్టర్ అన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉన్నాం

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-వీసి ద్వారా కలెక్టర్లలతో సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**






కడప, ఫిబ్రవరి 23 (తరణం బ్యూరో): త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామని, ఎక్కడా కూడా అధికారులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.శుక్రవారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫిరెన్సు ద్వారా... సాధారణ ఎన్నికల సన్నద్ధత ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్) ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ మీనా మాట్లాడుతూ.. ఫార్మ్స్ పెండెన్సీ, ఎపిక్ కార్డ్స్ జనరేషన్, పోలింగ్ స్టేషన్ల మౌలిక వసతులు(ఎ.ఎం.ఎఫ్) మాన్ పవర్, సెక్యూరిటీ అరేంజ్మెంట్స్, జిల్లా చెక్ పోస్టులు, కమ్యూనికేషన్ ప్లాన్స్, పోలింగ్ అధికారులు, పోలింగ్ రూట్స్, వెహికల్ రిక్రూర్మెంట్స్, పోలీస్ ఫోర్స్ తదితర అంశాలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కార్యాచరణపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని.. జిల్లాలో అన్ని నియోజకవర్గాల వారీగా ఎపిక్ కార్డులను జనరేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక వసతులు కల్పనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 పెండిన్సిల పై, గ్రీవెన్స్ ల పరిష్కారాల పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కు వివరించారు.విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. నిర్దేశిత లక్ష్యం మేరకు.. జిల్లాలో అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద వెబ్ కాస్టింగ్, మొబైల్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ వద్ద మైక్రోబ్జర్వర్స్, ఆర్మ్ ఫోర్స్ అధికారుల నియామాకాలను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, ఎన్ఐసీ అధికారి విజయ్ కుమార్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ ఎన్నికల సూపరిడెంట్ ధనుంజయ, కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీచక అధ్యాపకుడికి దేహశుద్ధి

**పోలీస్ స్టేషన్ కు అప్పగింత**



రాజంపేట. ఫిబ్రవరి .23 (తరణం ప్రతినిధి)విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులు దారి తప్పి విద్యార్థినిల పట్ల వంకర చూపులు చూస్తున్నారు. తల్లిదండ్రులు ఎంతో విశ్వాసంతో తమ పిల్లల్ని విద్యాభ్యాసానికి పంపిస్తే దైవ సమానులైన గురువులే ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తుంటే తమ పిల్లలకు సమాజంలో రక్షణ ఎక్కడ దొరుకుతుందో తెలియక తల్లిదండ్రులు నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు. పట్టణ శివారులోని నారాయణాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో ఓ అధ్యాపకుడు ఆడపిల్లల చదువు బాధ్యత తనదేనంటూ నమ్మించి దత్తత తీసుకుంటానంటూ నమ్మబలికి ఆపై ఆడపిల్లల పట్ల వేధింపులకు పాల్పడుతుండడంతో విద్యార్థులంతా ఏకమై అధ్యాపకుడికి దేహశుద్ధి చేసిన ఘటన శుక్రవారం రాజంపేటలో చోటు చేసుకుంది. నారాయణద్రి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న జయప్రకాష్ నారాయణ పేద విద్యార్థినీలను దత్తత తీసుకొని చదివిస్తానని నమ్మించి ఆపై వారితో అసభ్యంగా ప్రవర్తిస్తూ వెకిలి చేష్టలకు పాల్పడుతుండడంతో విద్యార్థులంతా ఏకమై అధ్యాపకుడికి దేహశుద్ధి చేసి రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. చాలా కాలంగా విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని పలువురు విద్యార్థినీలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం కూడా ఒక అమ్మాయితో అలానే ప్రవర్తించడంతో విద్యార్థులు దేహశుద్ధి చేశారు. అమ్మాయిలను వాడుకోవడం ఒక కళ అని, తాను న్యాయవాది కూడా కావడం వలన పోలీసులు కూడా తననేమీ చేయలేరని విద్యార్థులతో చెప్పినట్లు తమ వద్ద వాయిస్ రికార్డులు కూడా ఉన్నట్లు విద్యార్థులు తెలుపుతున్నారు. కీచక అధ్యాపకుడికి తగిన శిక్ష పడి అలా ప్రవర్తించే వారికి ఓ గుణపాఠం కావాలని కోరుతూ శుక్రవారం విద్యార్థినీ-విద్యార్థులు రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారిలో బైఠాయించి నిరసన తెలిపారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని తమ సంఘీభావం తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైయస్సార్ ఆసరా మహిళలకు ఒక వరం

ఒంటిమిట్ట ఫిబ్రవరి 23 తరణం విలేఖరి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్సార్ ఆసరా మహిళలకు ఒక వరం లాంటిదని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, రాజంపేట శాసనసభ అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని హరిత కళ్యాణమండపంలో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలకు చెందిన మహిళలకు వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం, ఎవరు ఇతరులపై ఆధారపడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని 540 స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వ నిధుల నుండి నాలుగో విడత వైయస్సార్ ఆసరాగా రూ 4, 81, 65,000 ల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ రుణాన్ని ప్రతి ఒక్కరూ దుబారు లేకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు మహిళలకు సూచించారు. జగనన్న సీఎంగా ఉంటేనే మరలా అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి మేలు చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం వైయస్సార్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. జగన్ పాదయాత్రలో చెప్పిన హామీలను అన్నింటినీ నెరవేర్చారని అన్నారు. మీ కుటుంబంలో మీకు మేలు జరిగి ఉంటే మరలా జగన్ కే ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. మహిళలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.




ఒంటిమిట్ట మండల పరిధిలోని వాలంటీర్లుగా పనిచేస్తున్న వారికి వారి ప్రతిభను గుర్తించి వారిని శాలువతో సన్మానించి అవార్డులను అందజేశారు. వీరు జగనన్నకు సైనికులని, ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలలోనికి తీసుకువెళ్లి అమలు చేయడంలో అలుపెరగని కృషి చేస్తున్నారని వాలంటీర్లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల పరిధిలోని వెలుగు సిబ్బంది, ఒంటిమిట్ట మండల అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.